క్లుప్తంగా

ఆత్మార్పణ దినోత్సవం

అన్నపురెడ్డిపల్లి: మండలంలో శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సోమవారం మండల కేంద్రంలోని శ్రీవాసవీ, విఘ్నేశ్వర కల్యాణ మండపంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీవాసవీ మాతా విగ్రహానికి అభిషేకాలు, కుంకుమ పూజలు, ధూపదీప నైవేద్యాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలను జరిపించారు. శ్రీభ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి, శ్రీబాలాజీ ఆలయాలలో ప్రత్యేక పూజలు చేసి, అమ్మవారిని గ్రామ పుర వీధులలో ఊరేగించారు. పూజా కార్యక్రమాలలో ఆర్యవైశ్య సంఘం నాయకులు వనమా గాంధీ, దోసపాటి రాంబాబు, గోళ్ల పుల్లారావు, వనమా వెంకటేష్, దారా ప్రదీప్ పాల్గొన్నారు.

క్రీడల్లోనూ రాణించాలి

ములకలపల్లి: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని జెడ్పీటీసీ సున్నం నాగమణి అన్నారు. గణతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలపరిధిలోని నర్సాపురం పాఠశాలలో కాంప్లెక్స్ స్థాయి క్రీడాపోటీలు నిర్వహించారు. స్థానిక సర్పంచ్ గడ్డం భవాని అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మాట్లాడారు. విజేతలకు బహుమతులను అందజేశారు. సీతాయిగూడెం, రామచంద్రాపురం సర్పంచ్‌లు కారం సుధీర్, సున్నం సుధాకర్, కాంప్లెక్స్ హెచ్‌ఎం భాను. ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రికి వినతి

భద్రాచలంటౌన్: రాష్ట్రాల విభజనలో ఆంధ్రలో కలిసిన ఐదు పంచాయతీలను తిరిగి తెలంగాణాలో కలపాలని కోరతూ కేంద్ర ఈశాన్య ప్రాంత అభివృద్ధి శాఖ, సహకార శాఖ సహాయ మంత్రి బీఎల్.వర్మకి ఆయా గ్రామాల ప్రజలు వినతిపత్రం అందజేశారు. సోమవారం పట్టణంలో పర్యటించిన ఆయనను కలిసిన ఐదు పంచాయతీల ప్రజలు వారి సమస్యలను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. సానుకూలంగా స్పందించిన ఆయన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

బూర్గంపాడు: కార్మికుల పూర్తి వేతనంపై పీఎఫ్, పెన్షన్ స్కీమ్ అమలు కోసం 2022 నవంబర్ 4న సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలని కేంద్ర ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధిశాఖ సహాయమంత్రి బీఎల్ వర్మకు బీఎంఎస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. సోమవారం ఐటీసీ పీఎస్‌పీడీ గెస్ట్‌హౌస్‌లో కేంద్రమంత్రి వర్మను కలసిన బీఎంఎస్ నాయకులు కార్మిక సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి అనుగుల రాకేష్‌రెడ్డి, బీఎంఎస్ అధ్యక్ష, కార్యదర్శులు బిజ్జం అశోక్‌రెడ్డి, వై.వెంకటేశ్వరరావు, నరేష్‌కుమార్, శ్యామ్‌కుమార్, భాగ్యరాజశేఖర్‌రెడ్డి తదితరులున్నారు.

25న వేలంపాట

అశ్వాపురం: మండల పరిధిలోని రేగులగండి గ్రామంలో ఫిబ్రవరి 5,6,7 తేదీల్లో జరిగే శ్రీ భవాని లింగమంతుల జాతరలో దుకాణాల ఏర్పాటుకు ఈ నెల 25న అశ్వాపురంలో వేలంపాట నిర్వహించనున్నట్టు జాతర నిర్వహణ కమిటీ అధ్యక్షుడు లంకెల రమేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జాతరలో కొబ్బరి కాయలు, తలనీలాలు, కోళ్లు, మేకపోతులు, గొర్రెపోతులు కోయడం, మద్యం తదితర దుకాణాల ఏర్పాటుకు ఈ నెల 25న అశ్వాపురం గ్రామంలో రామాలయంలో వేలం పాట నిర్వహిస్తామని ఆసక్తి గలవారు వేలం పాటలో పాల్గొనాలని ఆయన కోరారు.

కరాటే పోటీల్లో ప్రతిభ

మణుగూరుటౌన్: ఇంటర్‌నేషనల్ షోటోకన్ కరాటే డూ అసోసియేషన్ ఆఫ్ ఇండియా చీఫ్ టెక్నికల్ డైరెక్టర్ సీనియర్ కరాటే మాస్టర్ టి.మురుగన్ సారథ్యంలో సోమవారం మణుగూరు పీవీకాలనీలో నిర్వహించిన బెల్టు టెస్టులో విద్యార్థులు తమ ప్రతిభ చాటుకున్నారు. ఈ సందర్భంగా మాస్టర్ మురుగన్ మాట్లాడుతూ.. మణుగూరు, అశ్వాపురం మండలాలకు చెందిన 70మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొని తమ ప్రతిభ చాటుకున్నార న్నారు. ముఖ్యఅతిథిగా హాజరైన చిరంజీబ్ కుంతియా మాట్లాడారు. బెల్టులు సాధించిన చిన్నారులకు ప్రతిభా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఐఎస్‌కేడీఏఐ జనరల్ సెక్రటరీ చీఫ్ ఎగ్జామినర్ కొత్తగూడెం ఈ.శ్రీధర్, భద్రాచలం జి.శేఖర్, మణుగూరు ఇన్‌స్ట్రక్టర్ కావ్యలు పాల్గొన్నారు.

ఎంపీటీసీల వనభోజనాలు

అశ్వాపురం: మండలంలోని ఎంపీటీసీలు ఎంపీపీ ముత్తినేని సుజాత, వైస్‌ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం ఆధ్వర్యంలో కుటుంబసభ్యులతో కలిసి సోమవారం ఏపీ రాష్ట్రంలోని పాములేరులో వనభోజనాలకు వెళ్లారు. ఎంపీటీసీలు తమ కుటుంబసభ్యులతో కలిసి సరదాగా ఉత్సాహంగా గడిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు కమటం నరేష్, గాదె జయ, తాటి పూజిత, కొమరం చిట్టెమ్మ పాల్గొన్నారు.

హక్కు పత్రాలు ఇవ్వాలి

అశ్వారావుపేటరూరల్: అర్హులైన పోడు సాగుదారులకు తక్షణమే ప్రభుత్వం పోడు హక్కు పత్రాలను ఇవ్వాలని టీపీసీసీ సభ్యురాలు, ములకలపల్లి జెడ్పీటీసీ సభ్యురాలు సున్నం నాగమణి డిమాండ్ చేశారు. మండలంలోని తిరుమలకుంటలో సోమవారం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. హక్కు పత్రాలు ఇవ్వకుండా బీఆర్‌ఎస్ ప్రభుత్వం గిరిజనులను మోసం చేస్తోందని ఆరోపించారు. నాయకులు తుమ్మా రాంబాబు, ఉప్పల రాజశేఖర్, దుర్గారావు, వగ్గెల లక్ష్మణ్‌రావు పాల్గొన్నారు.

'కూత'వేటు దూరమూ భారమేనా?

- కలగానే భద్రాద్రి రైల్వేలైన్ విస్తరణ
- పాండురంగాపురం వరకు ఇప్పటికే లైన్, స్టేషన్
- అక్కడి నుంచి సారపాకకు కేవలం 13 కిలోమీటర్లే..
- అయినా పట్టాలెక్కని విస్తరణ



పాండురంగాపురం రైల్వేస్టేషన్..

బూర్గంపాడు: దక్షిణ అయోధ్యగా ఖ్యాతికెక్కిన భద్రాచలం రామాలయంపై పాలకులకు కనికరం కలగటం లేదు. దేశం నలుమూలల నుంచి రోజు వేలాదిమంది భక్తులు భద్రాద్రి రామున్ని దర్శించుకునేందుకు వస్తుంటారు. అయితే భద్రాచలానికి రైల్వేలైన్ సౌకర్యం లేకపోవటంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. భద్రాచలం రావాలంటే రైల్వే సౌకర్యం లేకపోవటంతో వృద్ధులు, వికలాంగులు రాలేకపోతున్నారు. గత పాతికేళ్లుగా భద్రాచలానికి రైల్వేలైన్ అందనిద్రాక్షగానే మిగులుతోంది. యూపీఏ హయాంలో భద్రాచలానికి రైల్వేలైన్ ప్రతిపాదనలను కేంద్ర బడ్జెట్‌లో ఆమోదించారు. అయితే పదేళ్ల యూపీఏ పాలనలో భద్రాచలం రైల్వేలైన్ ప్రతిపాదనలకే పరిమితమైంది. వరుసగా రెండు పర్యాయాలు ఎన్‌డీఏ అధికారంలోకి వచ్చిన తరువాత కూడా భద్రాచలం రైల్వేలైన్ కలగానే మిగిలింది. నిత్యం రామనామం జపించే ఎన్‌డీఏ పాలకులు భద్రాచలం రైల్వేలైన్ ఊసే మరిచారు.

రామయ్య భక్తులకు తంటాలు..

పాతికేళ్లుగా భద్రాచలం ఏజెన్సీ ప్రాంత ప్రజలు భద్రాచలం వరకు రైల్వేలైన్ విస్తరించాలని కోరుతున్నారు. బూర్గంపాడు మండలంలోని పాండురంగాపురం రైల్వే స్టేషన్ నుంచి సారపాక వరకు రైల్వేలైన్ విస్తరిస్తే భద్రాచలం వచ్చే భక్తులకు సౌకర్యవంతంగా ఉంటుంది. దేశం నలుమూలల నుంచి భద్రాచల శ్రీ సీతారామచంద్రస్వామి వారి పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులకు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బూర్గంపాడు మండలపరిధిలోని పాండురంగాపురం రైల్వేస్టేషన్ నుంచి సారపాక వరకు కేవలం 13 కిలోమీటర్ల మేరా రైల్వేలైన్‌ను విస్తరిస్తే భద్రాచలం వచ్చే భక్తులకు, ఏజెన్సీ ప్రాంత ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుంది. దీనిని దృష్టిలో ఉంచుకుని ఏజెన్సీ ప్రాంత ప్రజలు సారపాక వరకు రైల్వేలైన్‌ను విస్తరించాలని ఏళ్లతరబడి కోరుతున్నారు. గత ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కేంద్ర రైల్వేశాఖ సహాయమంత్రిగా బండారు దత్తాత్రేయ పనిచేసిన కాలంలో ఈ రైల్వేలైన్‌ను విస్తరిస్తారని ఈ ప్రాంత ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. అప్పుడు రైల్వేలైన్ విస్తరణ ఆశలు అడియాశలే అయ్యాయి. అదేవిధంగా యూపీఏ ప్రభుత్వ హయాంలో నాటి కేంద్రమంత్రి, భద్రాచలం పార్లమెంట్ సభ్యులు పోరిక బలరామ్‌నాయక్ ఈ రైల్వేలైన్ విస్తరణకు నిధులు మంజూరు చేసినట్లు ప్రకటించారు. కానీ రైల్వేబడ్జెట్‌లో మాత్రం అలాంటిదేమి లేకపోయింది. కేవలం యూపీఏ ప్రభుత్వహయాంలో ఈ రైల్వేలైన్ విస్తరణకు సంబంధించిన ప్రతిపాదనలను మాత్రం రైల్వేబడ్జెట్‌లో ఆమోదించారు. నాటి నుంచి నేటి వరకు ఈ రైల్వేలైన్ విస్తరణకు సంబంధించి ఎలాంటి ప్రక్రియ కూడా ముందుకుసాగలేదు.

పాలకులు పట్టించుకోవడం లేదు



భద్రాచలం రైల్వేలైన్‌ను కేంద్రంలోని నాటి యూపీఏ, నేటి ఎన్డీఏ ప్రభుత్వాలు పూర్తిగా విస్మరించాయి. కేంద్ర మంత్రులు భద్రాచలం వచ్చినప్పుడు రైల్వేలైన్‌ను స్థానికులు ప్రస్తావిస్తే ఎప్పటికప్పుడు ఈసారి బడ్జెట్‌లో పెడతామని చెబుతారా తప్ప పట్టించుకోవటం లేదు. రామనామ స్మరణ చేసే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎనిమిదేళ్ల కాలంలో భద్రాచలం రైల్వేలైన్‌పై ఎందుకు దృష్టి పెట్టలేదు?

– కేవీ రమణ, బీఎస్పీ జిల్లా ప్రధానకార్యదర్శి

సారపాక వరకు రైల్వేలైన్ విస్తరించాలి



భద్రాద్రి రామాలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం పాండురంగాపురం నుంచి సారపాక వరకు రైల్వేలైన్‌ను విస్తరించాలి. పాలకులు మారుతున్నారే తప్ప భద్రాచలానికి రైలు రావటం కలగానే మిగులుతుంది. ఇప్పటికైనా పాలకులు కళ్లు తెరచి సమస్యను పరిష్కరించాలి. సారపాక వరకు రైల్వేలైన్‌ను విస్తరించాలి.

– కె.రవి, సామాజిక న్యాయవేదిక జిల్లా అధ్యక్షుడు

వైభవంగా నగర సంకీర్తన



బూర్గంపాడు: నగర సంకీర్తన చేస్తున్న భక్తులు

భద్రాచలంటౌన్: పట్టణంలోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో సోమవారం అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సుప్రభాత నగర సంకీర్తన కార్యక్రమంను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పుట్టిమట్టితో తయారు చేసిన 365 శివలింగాలకు మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం జరిపించారు. అనంతరం 11 హోమగుండాలతో శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి, గామత్రి సహిత రుద్ర హోమం కార్యక్రమంను వేద పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చారుగుళ్ల శ్రీనివాస్, రాబాబు, విజయ్‌కుమార్, సురేష్‌కుమార్, వెంకట పుల్లారావు, భద్రం, వెంకటనాగభూషణం, కృష్ణయ్య, రామారావు, వినోద్, లీలా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో నగర సంకీర్తన

బూర్గంపాడు: వాసవీ క్లబ్ సారపాక గ్రేటర్, వనిత క్లబ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. సోమవారం తెల్లవారుజామున సారపాక పురవీధుల్లో నగర సంకీర్తనలు చేపట్టారు. శ్రీ సత్యనారాయణస్వామి ఆలయంలో శ్రీకన్యకా పరమేశ్వరి అమ్మవారికి పంచామృత అభిషేకాలు, సామూహిక కుంకుమ పూజలు, 102 ప్రమిదలతో దీపారాధన కార్యక్రమం నిర్వహించారు. వాసవి క్లబ్ ప్రతినిధులు కంచర్ల వీరభద్రరావు, కేతేపల్లి భవాని, పచ్చిపులుసు సుబ్బారావు, లక్ష్మీతేజ, కేదారిశెట్టి సోమేశ్వరరావు, లలితకుమారి, కేతేపల్లి ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

ఏసీడీ చార్జీలు రద్దు చేయాలి



విద్యుత్ శాఖ ఏఈ మైథిలికి వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

భద్రాచలంఅర్బన్: విద్యుత్ వినియోగదారులకు ఎటువంటి సమాచారమూ ఇవ్వకుండా అధిక భారం మోపుతున్న ఏసీడీ చార్జీలను తక్షణమే రద్దు చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో విద్యుత్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి ఏఈకు వినతిపత్రం అందించారు. సంబంధిత సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఏఈ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగిన సభలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. విద్యుత్‌శాఖ గత సంవత్సరం అధిక లోడు పేరుతో వేల రూపాయలు వసూలు చేసిందని, మళ్లీ ఇప్పుడు అడిషనల్ కన్స్యూమర్ డెవలప్మెంట్ చార్జెస్ (ఏసీడీ) పేరుతో విద్యుత్ వినియోగదారులపై భారాలు మోపడం సరైంది కాదని అన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు ఎం రేణుక ,సున్నం గంగా, కార్యదర్శివర్గ సభ్యులు బి.వెంకటరెడ్డి ,బండారు శరత్ బాబు, పి.సంతోష్ కుమార్, ఎన్ లీలావతి, పట్టణ కమిటీ సభ్యులు నాగరాజు, డి.సీతాలక్ష్మి, యు.జ్యోతి, సీహెచ్ మాధవరావు, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలపై మక్కువ పెంచుకోవాలి



క్రీడాజ్యోతిని వెలిగిస్తున్న ఎమ్మెల్యే రేగా

మణుగూరురూరల్: విద్యార్థులు విద్యతో పాటు క్రీడలపై మక్కువ పెంచుకుని రాణించాలని పినపాక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు అన్నారు. మణుగూరు మున్సిపాలిటి చేపల మార్కెట్ ఏరియాలోని సత్యభాస్కర అండ్ మాంటిస్సోరి పాఠశాలలో ఆన్యువల్ స్పోర్ట్స్ అండ్ ఆర్ట్స్ మీట్‌ను ఎమ్మెల్యే రేగా కాంతారావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. తొలుత కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే రేగా కాంతారావు పాఠశాల యాజమాన్యం డప్పు వాయిద్యాలు, విద్యార్థుల మార్చ్ ఫాస్ట్ నడుమ ఘన స్వాగతం పలికింది. అనంతరం విద్యార్థులచే ఎమ్మెల్యే రేగా కాంతారావు గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం క్రీడాపతాకాన్ని ఆవిష్కరించి క్రీడాజ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. అనంతరం వివిధ పోటీల్లో ప్రతిభ కనబర్చి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జెడ్పీటీసీ పోశం నరసింహరావు, పీఏసీఎస్ చైర్మన్ కుర్రి నాగేశ్వరరావు, పాఠశాల కరస్పాండెంట్ జోస్‌నెడుంతుండెం, ప్రిన్సిపల్ ఐజక్ థామస్, ఉపాధ్యాయులు, బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మండలంలో రేగా పర్యటన

ములకలపల్లి: ప్రభుత్వ విప్, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు మండలంలో పర్యటించారు. మండల కేంద్రానికి చెందిన బిక్కుమళ్ల సత్యనారాయణ ఇటీవల మృతి చెందగా, సోమవారం జరిగిన దశదిన కర్మకు రేగా హాజరయ్యారు. సత్యనారాయణ చిత్రపటానికి పూలమాల వేసి, అంజలి ఘటించారు. సత్యనారాయణ కొడుకులు బిక్కుమళ్ల భాస్కర్, ప్రభాకర్, వెంకన్న, వేణు, సుధాకర్‌లకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. తొలుత మాధారం గ్రామానికి చెందిన సింగరేణి ఉద్యోగి ఊకంటి ప్రభాకర్‌రావు గృహ ప్రవేశ కార్యక్రమానికి రేగా హాజరయ్యారు, ఆయన వెంట బీఆర్‌ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు మోరంపూడి అప్పారావు, శనగపాటి అంజి, ఎంపీపీ మట్ల నాగమణి, ఎంపీటీసీ శనగపాటి మెహరమణి, సీతారాంపురం సర్పంచ్ సున్నం సుశీల, బీఆర్‌ఎస్ నాయకులు పువ్వాల మంగపతి, పర్వతనేని అమర్‌నాథ్, బండి కొమరయ్య, సీతారాములు, పుష్పాల చందర్‌రావు, పాక్కిలి రాజు తదితరులు ఉన్నారు.

ఐరన్ చోరీపై కేసు

పినపాక: బీటీపీఎస్‌లో ఐరన్ చోరీ చేసి భద్రతా సిబ్బందికి దొరికిన ఘటనలో ఇద్దరిపై ఈ బయ్యారం పోలీస్ స్టేషన్‌లో సోమవారం కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గడ్డంపల్లి గ్రామానికి చెందిన పానగంటి ప్రకాష్, కలివేటి నాగార్జున బీటీపీఎస్‌లో నుంచి వాహనంలో ఐరన్ తీసుకెళ్తున్నారని అనుమానంతో భద్రతా సిబ్బంది వాహన తనిఖీ చేపట్టారు. అందులో ఐరన్ గుర్తించిన సిబ్బంది.. ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని పోలీసులకు అప్పగించారు. భద్రతా సిబ్బంది ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై టీవీఆర్ సూరి తెలిపారు.

ఆటో బోల్తా..

గుండాల: ప్రమాదవశాత్తు ఆటో పల్టీ కొట్టడంతో డ్రైవర్‌కు గాయాలైన సంఘటన మండలంలో సోమవారం చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. ఇల్లెందుకు చెందిన ఇర్ప మహేష్ అనే ఆటో డ్రైవర్ గుండాల గురుకుల పాఠశాలలో చదివే విద్యార్థులను తీసుకువచ్చి తిరుగు ప్రయాణం అయ్యాడు. కాగా తొట్టి వాగు సమీపంలో అదుపుతప్పి బోల్తా పడింది. డ్రైవర్‌కు గాయాలు కావడంతో 108 ద్వారా ఇల్లెందు తరలించారు.

బైక్ చోరీ

అశ్వాపురం: మండల పరిధిలోని మొండికుంట గ్రామంలో ఆదివారం రాత్రి బైక్ చోరీ చేశారు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన చిన్నూరి వీరభద్రం రోజులాగే ఇంటి ఎదుట ద్విచక్రవాహనం నిలపగా రాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు బైక్ చోరీ చేశారు. ఉదయం నిద్రలేచే సరికి బైక్ ఆచూకీ దొరకలేదు.

మంత్రి హరీశ్‌రావును కలిసిన మాజీ ఎమ్మెల్సీ

భద్రాచలంఅర్బన్: రాష్ట్ర వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావును మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ కలిశారు. హైదరాబాద్‌లో సోమవారం మంత్రిని కలిసిన ఆయన భద్రాచలంలో సెంట్రల్ లైటింగ్, మార్కెట్, మండలాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు.

వితంతువులకు వితరణ

కరకగూడెం: గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవ సంస్థ ఖమ్మం జిల్లా వారు సోమవారం కరకగూడెం మండలంలోని కుర్నవల్లి, నర్సంపేట కాలనీ, అనంతారం, పద్మాపురం, రంగాపురం, కొత్తగూడెం గ్రామాల్లోని సుమారు 24 మంది వితంతువులకు బియ్యం, చీరలను మండల కేంద్రంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ సభ్యులు నర్సింహారావు, కల్తి థామస్, మైపా యేసేపు, పలు గ్రామాల సర్పంచ్‌లు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

అశ్వాపురం: మండల పరిధిలోని మల్లెలమడుగు గ్రామానికి చెందిన మున్నూరుకాపు కులస్థుడు పులి సత్యం ఇటీవల మృతి చెందాడు. నిరుపేద కుటుంబం కావడంతో దశదిన కర్మ ఖర్చులకు మండల మున్నూరుకాపు సంఘం, యూత్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మృతుని కుటుంబానికి రూ.11,116 ఆర్థిక సహాయం అందజేశారు. మున్నూరుకాపు సంఘం మండల అధ్యక్షుడు కమటం వెంకటేశ్వరరావు, నాయకులు తులసి నారాయణ, కమటం సురేష్, మామిడి శ్రీనివాస్, సందీప్, నరేష్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

అభివృద్ధిలో రాష్ట్రం ముందంజ



క్రీడా మైదానం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు, సర్పంచ్ సుగుణ

దమ్మపేట: కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లోనూ అభివృద్ధిని సాధిస్తూ.. దేశంలోనే మొదటి స్థానంలో ఉందని స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని జమేదారు బంజర గ్రామంలో క్రీడా మైదానం ప్రారంభ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరుకాగా.. స్థానిక సర్పంచ్ పాశం సుగుణ మైదానాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరికీ కనీస శారీరక శ్రమ అవసరమని అది క్రీడలతోనే సాధ్యమవుతుందని అన్నారు. క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసాన్ని పెంపొదిస్తాయనే ఉద్దేశ్యముతో, కేసీఆర్ ఆదేశాల మేరకు క్రీడా మైదానాలను గ్రామలలో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అనంతరం క్రీడాకారులతో కలసి మైదానంలో వాలీబాల్ ఆటను ఎమ్మెల్యే సరదాగా కాసేపు ఆడారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు, ఎంపీపీ సోయం ప్రసాద్, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు దారా యుగంధర్, వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు, బీఆర్‌ఎస్ నాయకులు దొడ్డాకుల రాజేశ్వరరావు, మన్నెం అప్పారావు, అబ్దుల్‌జిన్నా, రాచూరి ముక్తేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

దుమ్ముగూడెం: దుమ్ముగూడెం మండలంలోని రెండు గ్రామాలకు చెందిన బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను సోమవారం మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు అన్నె సత్యానారాయణ మూర్తి చేతుల మీదుగా పంపిణీ చేశారు. మండలంలోని కమలాపురానికి చెందిన గొంది పార్వతికి రూ.51 వేలు, కాటాయిగూడెంకు చెందిన కొర్సా బీమయ్యకు రూ.60 వేలు చొప్పున మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి కనితి రాముడు, అధికార ప్రతినిధి ఎండీ జానీపాషా, ఉపాధ్యక్షులు తునికి రమేష్, ఎంపీటీసీ సభ్యులు తిరుపతిరావు, రామారావు, బీమరాజు తదితరులు పాల్గొన్నారు.

అశ్వాపురం: మండల పరిధిలోని మల్లెలమడుగు గ్రామానికి చెందిన సంధ్యకు రూ.32 వేలు, గోసుల వినయ్‌కు రూ.14,500, కాశిమల్ల సూర్యంకు రూ.54 వేలు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను సోమవారం బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ ఆధ్వర్యంలో లబ్ధిదారుల ఇండ్లకు వెళ్లి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోడి కృష్ణవేణి, బీఆర్‌ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి, మొండికుంట ఉపసర్పంచ్ సుధీర్, బీఆర్‌ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మామిడి శ్రీనివాస్, నాయకులు ఇసంపల్లి పున్నారావు, మందా హుస్సేన్, కాశిమల్ల రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రహదారి పనుల పరిశీలన



రహదారి పనులను పరిశీలిస్తున్న సర్పంచ్ మల్లారెడ్డి, ఉపసర్పంచ్ సుధీర్

అశ్వాపురం: మండల పరిధిలోని మొండికుంట గ్రామంలో ప్రధాన రహదారి మరమ్మతులకు కృషి చేసిన ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావుకు పాలకవర్గం, ప్రజల తరుపున సర్పంచ్ మర్రి మల్లారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. మొండికుంటలో ప్రధాన రహదారి మరమ్మతులు, నిర్మాణ పనులను మర్రి మల్లారెడ్డి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మర్రి మల్లారెడ్డి మాట్లాడుతూ.. అధిక వర్షాలకు రహదారి ధ్వంసమై ప్రజలు ఇబ్బందులు పడుతుండటంతో సమస్యను ఎమ్మెల్యే రేగా దృష్టికి తీసుకెళ్లామన్నారు. తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే రేగా రూ.25 లక్షలు మంజూరు చేసి రహదారి మరమ్మతులకు కృషి చేసినందుకు పంచాయతీ పాలకవర్గం, ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ మేడవరపు సుధీర్, స్థానిక నాయకులు శివ్వారపు డాక్టర్‌బాబు, అంజిరెడ్డి పాల్గొన్నారు.

బకాయిలు చెల్లించాలని బిక్షాటన

భద్రాచలంఅర్బన్: బకాయి వేతనాలు చెల్లించడంలో రాష్ట్ర ప్రభుత్వ మొండి వైఖరిని నిరసిస్తూ జనవరి మూడో తేదీ నుంచి నిరవధిక సమ్మె చేస్తున్న గిరిజన హాస్టల్ ఔట్‌సోర్సింగ్ కార్మికులు సోమవారం భద్రాచలం పట్టణంలో బిక్షాటన చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కె.బ్రహ్మచారి మాట్లాడుతూ.. గిరిజన కార్మికులకు రెండు సంవత్సరాలుగా ప్రభుత్వం జీతాలు ఇవ్వకుండా వెట్టి చాకిరీ చేయించుకుంటుందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెండింగ్ జీతాలు చెల్లించి సమ్మెను పరిష్కారం చేయాలని లేదంటే ప్రజలు ప్రజాసంఘాల సహకారంతో సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సీఐటీయూ భద్రాచలం పట్టణ నాయకులు నకిరికంటి నాగరాజు, జి.లక్ష్మీకాంత్, హాస్టల్ వర్కర్ల యూనియన్ నాయకులు లక్ష్మి, శ్రీను, రాములు, భద్రమ్మ, నాగమణి, సుభద్ర పాల్గొన్నారు.

పొంగులేటి పరామర్శ

ములకలపల్లి: మండల కేంద్రానికి చెందిన బిక్కుమళ్ల సత్యనారాయణ ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబసభ్యులను మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి పరామర్శించారు. సోమవారం ఆయన దశదిన కర్మకు హాజరై సత్యనారాయణ చిత్రపటానికి పూలమాల వేశారు. ఘనంగా నివాళులర్పించారు. మాధారం గ్రామంలో జరిగిన ఊకంటి ప్రభాకర్ గృహప్రవేశానికి పొంగులేటి హాజరయ్యారు. పినపాక మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, డీసీసీబీ మాజీ చైర్మన్ మువ్వా విజయబాబు, మాజీ జెడ్పీటీసీ బత్తుల అంజి, రైతు సమన్వయసమితి మండల అధ్యక్షుడు నాగళ్ల వెంకటేశ్వరరావు, శనగపాటి రవి, తిరుపతిరెడ్డి, జైరెడ్డి, మడకం చిరుమప్ప, సురభి రాజేశ్ తదితరులు ఉన్నారు. అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు, జెడ్పీటీసీ సున్నం నాగమణి సత్యనారాయణ దశదిన కర్మలో పాల్గొన్నారు.

పాస్‌పుస్తకాలు రద్దు చేయాలి

ములకలపల్లి: ములకలపల్లి మండలం సీతారాంపురం జీపీ పరిధిలోని పోడుకాని 241 సర్వేనెంబర్‌లోని ప్రభుత్వభూమిలో కొందరు గిరిజనేతరులు తప్పుడు పట్టేదారు పాస్‌పుస్తకాలను పొందారని, వాటిని రద్దు చేయాలని కోరుతూ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర నాయకులు సోమవారం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. నాయకులు ఊకే ముక్తేశ్వరరావు, బాడిశ బిక్షందొర, సోయం సత్యనారాయణ, సోయం చిన్నారి. ఆరెం ప్రశాంత్, కాకా పృథ్వీ, కృష్ణకుమార్, రజనీబాబు, పెద్దమ్మాయి పాల్గొన్నారు.

జాతీయ బాలికా వారోత్సవాలు



ములకలపల్లి: ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు, ఐసీడీఎస్ సిబ్బంది, ఉపాధ్యాయులు

దుమ్ముగూడెం: దుమ్ముగూడెం మండలంలోని నర్సాపురంలో గల ఎస్‌ఎస్‌ఏఎం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో సోమవారం జాతీయ బాలికల వారోత్సవాలను నిర్వహించారు. హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కేవీ కాంతారావు అధ్యక్షతన నిర్వహించిన ఈ వారోత్సవాల్లో భాగంగా ఐసీడీఎస్ సీడీపీఓ సలోమి, సూపర్‌వైజర్లు షహనా సుల్తానా, ధనలక్ష్మి పోలీస్ శాఖ షీటీంకు చెందిన శ్రీలక్ష్మి, న్యాయ శాఖకు చెందిన శివకుమారి తదితరులు పాల్గొని మాట్లాడారు. బాలికల్లో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు సూచించారు. కార్యక్రమంలో గర్ల్స్ చైల్డ్ ఫ్రెండ్లీ టీచర్ జె.పద్మ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అశ్వారావుపేటరూరల్: మండలంలోని కేశప్పగూడెం, జమ్మిగూడెం, ఊట్లపల్లి, వినాయకపురం, అశ్వారావుపేటతోపాటు పలు అంగన్‌వాడీ కేంద్రాల్లో సోమవారం జాతీయ బాలికా దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. దాంట్లో భాగంగా ఆయా కేంద్రాల్లో ఏసీడీపీఓ మహబూబ్ ఆలి, సూపర్‌వైజర్లు విజయలక్ష్మి, సౌజన్య, వరలక్ష్మి, పద్మావతి ఆధ్వర్యంలో బాలికలు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. అనంతరం బాలికలచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచ్‌లు కొమరం బాబురావు, హెచ్‌ఎం వెంకయ్య, ఉపాధ్యాయులు పరబ్రహ్మాచారి, వెంకాయమ్మ, అంగన్‌వాడీ టీచర్లు తోకల లక్ష్మీకుమారి, ఉషా, రాధా, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

ములకలపల్లి: జాతీయ బాలికా వారోత్సవాల సందర్భంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మండలకేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో దమ్మపేట క్లస్టర్ సీడీపీఓ రేవతి మాట్లాడారు. యుక్తవయసు బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కారాలు, బాలికా చట్టాలపై అవగాహన కల్పించారు. లింగవివక్షత, స్త్రీ, పురుష అసమానత తదితర అంశాలపై సమగ్రంగా వివరించారు. తదుపరి ప్రతిజ్ఞ చేశారు. స్థానిక సర్పంచ్ బీబినేని వీరభద్రం, కేజీబీవీ ప్రిన్సిపాల్ సక్కుభాయి, సూపర్‌వైజర్ నాగమణి, అంగన్‌వాడీ టీచర్లు శ్రీలత, శివలక్ష్మి, నాగమణి, బీబీనాంచారి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

మణుగూరురూరల్: మండలంలోని శివలింగాపురం గ్రామంలోని బాలల సదనంలో జాతీయ బాలికల వారోత్సవాల్లో భాగంగా మణుగూరు ఐటీడీఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో సోమవారం బాలికల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ఐసీడీఎస్ సీడీపీఓ పి.జయలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై చైల్డ్ లైన్ గురించి, బాల్య వివాహాలు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, వ్యక్తిగత పరిశుభ్రత, అక్రమ రవాణా, పోషకాహారం వంటి విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ జి.సుమలత, బి.సుజాత పాల్గొన్నారు.